# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 87, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం -16 - జూన్ - 2025


## అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా..



ఈనెల 19న ప్రయాణం

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు సిద్ధం

ఈనెల 19న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణం

ఆగ్జియమ్-4 వాణిజ్య మిషన్‌లో పైలట్‌గా శుక్లా

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం.. దర్యాప్తునకు ప్రభుత్వ ఉన్నతస్థాయి కమిటీ



రెండు బ్లాక్ బాక్స్‌లు స్వాధీనం

దర్యాప్తులో అమెరికా, కెనడా ఏజెన్సీల సహకారం

ఘటనకు దారితీసిన పరిస్థితులు, మూల కారణాలను వెలికితీయడమే కమిటీ ప్రధాన లక్ష్యం

## ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

సరికొత్త బాలిస్టిక్ మిస్సైల్ సిద్ధమైంది



2లో

అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలది

సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది

## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు... కేంద్రానికి తెలంగాణ మంత్రి లేఖ



గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం

కేంద్ర జలశక్తి శాఖకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ

ప్రాజెక్టు జీడబ్ల్యూడీటీ, పునర్విభజన చట్టానికి విరుద్ధమని స్పష్టీకరణ

ఏపీ పీఎఫ్ఆర్‌ను తిరస్కరించాలని, డీపీఆర్ సమర్పణను ఆపాలని వినతి

టెండర్లు పిలవకుండా ఏపీని నిలువరించాలని కేంద్రానికి డిమాండ్

## ఫీజుల దందాకు చెక్.. ఇంజినీరింగ్ కాలేజీలపై సీఎం రేవంత్ రెడ్డి కొరడా

- ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- ప్రతిసారీ ఫీజులు పెంచడంపై అధికారులను ప్రశ్నించిన ముఖ్యమంత్రి
- ఫీజుల ఖరారుపై లోతైన, శాస్త్రీయ అధ్యయనం చేయాలని ఆదేశం
- గత ప్రభుత్వ విజిలెన్స్ నివేదికలపైనా ఆరా తీసిన సీఎం
- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టంపై సీఎం సానుకూలత
- జులైలో కౌన్సెలింగ్, నెలరోజుల్లో ఫీజుల ఖరారుపై నెలకొన్న సందిగ్ధత



హైదరాబాద్ : రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో తరచూ ఫీజులు పెంచుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇలాగే ఫీజులు పెరుగుతూ పోతే భవిష్యత్తులో కన్వీనర్ కోటా సీట్లలో చేరేందుకు కూడా విద్యార్థులు వెనుకాడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. శుక్రవారంవిద్యాశాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. రాబోయే మూడేళ్ల (2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలు)

2లో


## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు..

### రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు



వివరాలు 2లో..

- బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుందని హరీశ్ రావు ఆందోళన
- బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ముందుకెళుతుంటే తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుందని విమర్శ
- రాష్ట్ర ప్రయోజనాల కంటే కేసులపైనే ప్రభుత్వానికి ధ్యాస అని ఆరోపణ
- నిధులు, నదుల విషయంలో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని వ్యాఖ్య



## కేటీఆర్‌పై మరో కేసు నమోదు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో, హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. ఇటీవల జరిగిన ఒక ప్రెస్ మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యంతర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా కూడా పోస్టు పెట్టారు.




తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

## సవాళ్లు కాదు, ఏసీబీ ముందుకు రా: కేటీఆర్‌కు ఆది శ్రీనివాస్ సవాల్

ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు భయం పట్టుకుందన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సీఎంకు సవాళ్లు విసరడం మానుకుని, ఏసీబీ విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు సూచన


గతంలో డ్రగ్స్ టెస్టుకు రమ్మంటే కేటీఆర్ పారిపోయారని ఆరోపణ

కేటీఆర్ బూతు మాటలను ప్రజలు చూస్తున్నారన్న ఆది శ్రీనివాస్



## అహ్మదాబాద్ విమాన ప్రమాదం 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..

- 12 కుటుంబాలకు అప్పగింత
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించిన అధికారులు
- ఇప్పటివరకు 12 మృతదేహాలు వారి కుటుంబ సభ్యులకు అప్పగింత
- ఇంకా అందని గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ డీఎన్ఏ నివేదిక
- ప్రమాదంలో గాయపడిన 13 మందికి ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స
- మృతదేహాల గుర్తింపు ప్రక్రియలో ఫోరెన్సిక్ బృందాల నిరంతర కృషి



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 31 మందిని డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించినట్టు సివిల్ ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. వీరిలో 12 మంది మృతదేహాలను ఇప్పటికే మిగతా..2లో

## దీన్ని బట్టి కొమ్మినేని వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుబట్టింది!: హోంమంత్రి అనిత



### వైసీపీ మహిళా నేతల తీరుపై హోంమంత్రి అనిత తీవ్ర అసంతృప్తి

అమరావతి : వైసీపీ నాయకులు, ముఖ్యంగా ఆ పార్టీ మహిళా నేతలు చేస్తున్న విమర్శలపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మహిళల రక్షణ విషయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంటే, దానిపై వైసీపీ కడుపు మంటతో విమర్శలు చేస్తోందని ఆరోపించారు. వైసీపీ మహిళా నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని హితవు పలికారు. అమరావతిని "వేశ్యల రాజధాని" అంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, అలాంటి వ్యక్తిని వైసీపీ నేతలు, మాజీ మంత్రులు సమర్థించడం దారుణమని మంత్రి అనిత అన్నారు. "అదే అమరావతిలో జగన్మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఇల్లు కట్టుకోలేదా? మాజీ మంత్రులు, ఎంపీలు, వారి కుటుంబాలు నివసించడం లేదా?" అని ఆమె ప్రశ్నించారు.

## ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు

- అవినీతి రుజువైతే చర్యలు తప్పవన్న సీఎం చంద్రబాబు
- ఆరోపణలు వస్తే తక్షణ విచారణ
- 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని ఆదేశం
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని, జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి, వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై నిన్న ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని సీఎం అన్నారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో మిగతా..2లో

## తల్లికి వందనంపై చంద్రబాబు మాట తప్పారంటూ రోజా ఫైర్

- అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు: రోజా
- కేంద్రీయ విద్యాలయాల్లో చదివేవారిని అనర్హులను చేశారని ఆరోపణ
- మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ అంటూ ట్వీట్



అమరావతి : తల్లికి వందనం పథకం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పుతోందని, తల్లులను మోసం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి మిగతా..2లో

# సవాళ్లు కాదు, ఏసీబీ ముందుకు రా: కేటీఆర్‌కు ఆది శ్రీనివాస్ సవాల్

హైదరాబాద్ : ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భయం పట్టుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దమ్ముంటే ముఖ్యమంత్రికి సవాళ్లు విసరడం మానేసి, ఏసీబీ విచారణకు హాజరై వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ నోటీసులు అందుకున్న కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా అంటూ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఈ సవాల్‌పై ఆది శ్రీనివాస్ తాజాగా ఒక వీడియో ప్రకటన ద్వారా స్పందించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "సవాళ్లు విసిరి వెనక్కి వెళ్లిపోయే సంస్కృతి బీఆర్ఎస్ నేతలది. గతంలో డ్రగ్స్ టెస్టుకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరితే పారిపోయింది ఎవరు? మీరా గొప్పలు చెప్పేది?" అని ప్రశ్నించారు. తెలంగాణను గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాటలు చెప్పడం కాదని, ఏసీబీ ముందు హాజరై విచారణకు సహకరించాలని కేటీఆర్‌కు సూచించారు. కేటీఆర్ ఉపయోగిస్తున్న భాషపై కూడా ఆది శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "కేటీఆర్ నోటి నుంచి వస్తున్న బూతు మాటలను తెలంగాణ సమాజం అంతా గమనిస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా కేటీఆర్‌కు శిక్ష తప్పదని ఆది శ్రీనివాస్ జోస్యం చెప్పారు. ఫార్ములా-ఈ కేసులో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు కేటీఆర్ విచారణను ఎదుర్కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కేటీఆర్‌పై మరో కేసు నమోదు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో, హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. ఇటీవల జరిగిన ఒక ప్రెస్ మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యంతర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా కూడా పోస్టు పెట్టారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం, హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు కేటీఆర్‌పై ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి పట్ల కేటీఆర్ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని వెంకట్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, కేటీఆర్ వ్యాఖ్యలు సీఎం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉండడంతో పాటు, సామాజిక శాంతిని భంగపరిచే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇక, ఎమ్మెల్సీ వెంకట్ ఫిర్యాదుతో పోలీసులు.. కేటీఆర్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. దీంతో, సీసీఎస్ పోలీసులు.. కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.

### ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో నోటీసులు..

ఇదిలా ఉండగా.. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు శుక్రవారం పంపిన నోటీసులో సూచించారు. ఈ కేసులో కేటీఆర్ ఏ-1గా ఉన్నారు. వాస్తవానికి మే 28నే తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్‌కు మే 26న ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే విదేశీ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నందున తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ నెల 16న విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా%-%ఈ కార్ రేస్‌లో రూ.54.89 కోట్లు దుర్వినియోగం జరిగినట్టు ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి విదేశీ కంపెనీకి డబ్బులు పంపారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే జనవరి 9న కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేసులో ఏ-2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ-3గా ఉన్న హెచ్ఎండీఏ బోర్డు మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డిని సైతం ఇప్పటికే ఏసీబీ అధికారులు విచారించారు. జనవరి 8న అర్వింద్‌కుమార్‌ను, జనవరి 9న కేటీఆర్, 10న బీఎల్ఎన్‌రెడ్డిని, అదే నెల 18న గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. వీరందరి స్టేట్‌మెంట్ల ఆధారంగా ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులు, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా విచారించారు. తాజాగా కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండడంతో ఈ కేసు దర్యాప్తు తుది దశకు చేరినట్టుగా తెలుస్తోంది. ఏసీబీ నోటీసులు జారీ చేసిన విషయాన్ని కేటీఆర్ సైతం ధ్రువీకరించారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..

మొదటి పేజి తరువాయి

వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహం కూడా ఉందని, ఆయన డీఎన్ఏ పరీక్ష ఫలితాలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. సివిల్ ఆసుపత్రి ఏడీఎంఎస్ డాక్టర్ రజనీష్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ "ఇప్పటివరకు 31 మంది వ్యక్తుల డీఎన్ఏ సరిపోలింది, వారిని గుర్తించాం. వీరిలో 12 మృతదేహాలను ఉదయ్‌పూర్, వడోదర, ఖేడా, కుషీనగర్, అహ్మదాబాద్‌లోని వారి స్వస్థలాలకు పంపించాం" అని తెలిపారు. "మిగిలిన వారి ఆప్తుల మృతదేహాలను తీసుకెళ్లేందుకు మరికొన్ని కుటుంబాలు ముందుకు రావాల్సి ఉంది. ఇతరుల డీఎన్ఏ ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది" అని ఆయన వివరించారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ డీఎన్ఏ పరీక్ష ఇంకా కొనసాగుతోందని డాక్టర్ పటేల్ ధ్రువీకరించారు. "ఇప్పటివరకు ఆయన డీఎన్ఏ సరిపోలలేదు. ఫలితం రాగానే సంబంధిత అధికారులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 13 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని కూడా ఆయన వెల్లడించారు. మృతదేహాలు తీవ్రంగా కాలిపోయి, గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో, వాటిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు తప్పనిసరి అయ్యాయి. రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) కు చెందిన ఫోరెన్సిక్ బృందాలు ఈ బృహత్తర గుర్తింపు ప్రక్రియను నిర్వహిస్తున్నాయి. బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఊరట కలిగించేందుకు ఈ బృందాలు అహోరాత్రులు శ్రమిస్తున్నాయి. ఈ నెల 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అదుపుతప్పి సివిల్ ఆసుపత్రి బి.జె. మెడికల్ కళాశాల సమీపంలోని జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమాన ప్రయాణికులు, నేలపై ఉన్న నివాసితులు సహా 260 మందికి పైగా మరణించారు. ఒక ప్రయాణికుడు మాత్రం గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదం వల్ల సమీప ప్రాంతాల్లో, ముఖ్యంగా అక్కడి వైద్య విద్యార్థుల వసతి గృహాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు... కేంద్రానికి తెలంగాణ మంత్రి లేఖ

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశం మరోమారు వివాదాస్పదమైంది. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని, దీనిని తక్షణమే అడ్డుకోవాలని ఆయన ఆ లేఖలో కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ఈ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు, గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డుతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక సాధ్యసాధ్యతల నివేదిక (పీఎఫ్ఆర్)కు కేంద్రం ఇంకా ఆమోదం తెలపకముందే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీపీఆర్ ఎలా అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పీఎఫ్ఆర్‌ను తిరస్కరించాలని, డీపీఆర్ సమర్పించకుండా ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి టెండర్లు పిలవకుండా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా మంత్రి ఉత్తమ్ తన లేఖలో కేంద్రాన్ని కోరారు.

## దీన్ని బట్టి కొమ్మినేని వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుబట్టింది!

మహిళలను అగౌరవపరిచేలా మాట్లాడిన వ్యక్తికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇస్తే, దాన్ని సమర్థిస్తూ జగన్మోహన్ రెడ్డి ట్వీట్ చేయడం మహిళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తోందని విమర్శించారు. కొమ్మినేని శ్రీనివాస్‌కు ఇచ్చిన బెయిల్ షరతుల్లో టీవీ డిబేట్లలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని స్పష్టంగా ఉందని, దీన్నిబట్టి ఆయన వ్యాఖ్యలు తప్పని సుప్రీంకోర్టు కూడా నిర్ధారించిందని అనిత గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును, అంకబాబును, ఒక వృద్ధురాలిని అర్ధరాత్రి అరెస్టు చేయించిన ఘటనలను ఆమె ప్రస్తావించారు. "తనదాకా వస్తే కానీ నొప్పి తెలియదు అన్నట్లుంది వైసీపీ నేతల తీరు" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

## సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైంది

ఇంటర్నెట్‌డెస్క్: ఇజ్రాయెల్‌పై అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రకటించింది. ఆ దేశానికి చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని తెలిపింది. ఆదివారం ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో హాజ్ ఖాస్సీం గైడెడ్ బాలిస్టిక్ మిసైల్‌ను వినియోగించారు. ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదా మే 4న ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తమ వద్ద సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైందని ప్రకటించారు. అది అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ వీటిని కూడా వినియోగిస్తోంది. ఈ సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది. దీని వార్ హెడ్ తన గమనాన్ని మార్చుకోగలదని.. అందుకే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదిస్తుందని వెల్లడించింది. దీనికి ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ జనరల్ ఖాసిం సులేమానీ పేరు పెట్టినట్లు చెప్పింది. కాకపోతే దీనిని కచ్చితంగా ఏ ప్రదేశంపై ప్రయోగించిందో మాత్రం వెల్లడించలేదు. నిన్న రాత్రి ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో 200 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. బెట్‌యామ్ ప్రాంతంలో దాదాపు 35 మంది ఆచూకీ గల్లంతైందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఇరాన్‌తో మొదలైన సంక్షోభం రోజుల్లో ముగిసే విషయం కాదని అమెరికా శ్వేతసౌధం, ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారు. దీనికి కొన్ని వారాల సమయం పట్టొచ్చన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌కు అమెరికా అనుమతి పరోక్షంగా లభించినట్లు వారు పేర్కొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

హైదరాబాద్: తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు. సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు. యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

# అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా..

న్యూఢిల్లీ : భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి పయనం కానున్నారు. ఆగ్జియమ్-4 (యాక్స్-4) వాణిజ్య అంతరిక్ష యాత్రలో భాగంగా ఆయన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐ.ఎస్.ఎస్) వెళ్లనున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ ప్రయోగాన్ని ఈనెల 19న చేపట్టేందుకు సర్వం సిద్ధమైంది. ఈ యాత్ర విజయవంతమైతే రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టిస్తారు. ఆగ్జియమ్ స్పేస్ సంస్థ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహకారంతో ఈ యాత్రను నిర్వహిస్తోంది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ఈ ప్రయోగం జరగనుంది. నలుగురు సభ్యుల బృందంలో శుభాంశు శుక్లా పైలట్‌గా వ్యవహరించనున్నారు. మిషన్ కమాండర్‌గా నాసా మాజీ వ్యోమగామి పెగ్గీ విట్సన్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ప్రాజెక్ట్ వ్యోమగామి స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్‌స్కీ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరి) ఇతర సభ్యులుగా ఉన్నారు. వాస్తవానికి ఈ మిషన్ మే 29న ప్రారంభం కావాల్సి ఉండగా.. ఫాల్కన్-9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ సమస్య తలెత్తడంతో పలుమార్లు వాయిదా పడింది. తొలుత ఈనెల 8కి, ఆపై 10, మళ్లీ 11వ తేదీలకు మార్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీనికి తోడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని రష్యన్ జ్వెజ్డా మాడ్యూల్‌లో పీడన సమస్య కూడా తలెత్తడంతో నాసా, ఆగ్జియమ్ స్పేస్ సంస్థలు వ్యోమగాముల భద్రత దృష్ట్యా ప్రయోగాన్ని మరింత ఆలస్యం చేశాయి. అయితే, ఇటీవల జరిగిన సమన్వయ సమావేశంలో అన్ని సాంకేతిక సమస్యలను విజయవంతంగా పరిష్కరించినట్లు ఇస్రో ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో జూన్ 19న ప్రయోగానికి మార్గం సుగమమైందని పేర్కొంది. శుభాంశు శుక్లా యాత్రకు సంబంధించిన ఏర్పాట్లలో ఇస్రో చురుగ్గా పాలుపంచుకుంటోంది. ఈ ఆగ్జియమ్-4 మిషన్ విజయవంతమైతే వాణిజ్య అంతరిక్ష ప్రయాణ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవడమే కాకుండా, అంతర్జాతీయ మానవసహిత అంతరిక్ష యాత్రలలో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు..

## రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్ : కృష్ణా నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోవడానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగపడిందో, అదే విధంగా గోదావరి జలాలను తరలించుకోవడానికి బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని హరీశ్ రావు విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, కేటీఆర్‌పై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా హరీశ్ రావు తప్పుపట్టారు. "గత రెండు కేంద్ర బడ్జెట్లను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారుతుంటే, తెలంగాణకు మాత్రం గుండు సున్నా దక్కింది. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే అన్నట్లుగా ఢిల్లీ పాలకుల తీరు ఉంది" అని ఆయన అన్నారు. నిధుల కేటాయింపుల్లో, నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి మరీ సహకరిస్తోందని, తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం 2008లో చంద్రబాబు పోరాటం చేశారని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఏకంగా 200 టీఎంసీల నీటితో ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంతటి పోరాటం చేయాలో ఆలోచించాలని హరీశ్ రావు అన్నారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. మీరు ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీనే పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తల్లికి వందనంపై చంద్రబాబు

# మాట తప్పారంటూ రోజా ఫైర్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న తీరుకు పొంతన లేదని ఆమె విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, వాటి గురించి ప్రశ్నిస్తే నాలుక మందమని అనుకోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రోజా ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు గారిని సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రతి విద్యార్థి తల్లికి 'తల్లికి వందనం' పథకం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు అడ్డగోలు షరతులు విధిస్తూ కొందరికే ఈ పథకాన్ని పరిమితం చేశారు. తల్లులను మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ?" అంటూ రోజా నిలదీశారు. ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో పథకాన్ని నీరుగార్చడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆమె ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు షరతులతో వాటికి కోతలు విధిస్తున్నారనేది వాస్తవం కాదా? అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం విషయంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులను పూర్తిగా అనర్హులుగా చేయడం దారుణమని రోజా అన్నారు. "గతంలో జగనన్న హయాంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లికి 'అమ్మ ఒడి' పథకం ద్వారా లబ్ధి చేకూర్చాం. ఆ వివరాలు ప్రభుత్వం దగ్గర అధికారికంగా ఉన్నాయి. కానీ, ఇప్పుడు పథకాన్ని ఎగ్గొట్టే కుట్రతో యూడైస్ ప్లస్ నుంచి కేవీ సంస్థలను కట్ చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల తాము తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నామని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు" అని రోజా తెలిపారు. పేరుకు అందరికీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతూ, మరోవైపు ఇలా లబ్ధిదారులను తగ్గించడం ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఇంకెన్ని కోతలు విధిస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉందని రోజా వ్యాఖ్యానించారు. "అందుకే జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈ మేరకు రోజా ట్వీట్ చేశారు.

# ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు

మొదటి పేజి తరువాయి

175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలను పెంచడం, నగదు లేదా కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### ప్రజాభిప్రాయం ఇలా

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది, పర్వాలేదని 23.1 శాతం మంది చెప్పారన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారన్నారు. ఆస్పత్రి సేవలు క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారని చెప్పారు. ఆలయాలలో సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బాగుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావుందని భక్తులు చెప్పారన్నారు

ఏపీఎస్ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బాగుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారన్నారు. దీపం-2లో ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారని అధికారులు వివరించారు. నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బాగుందని 73.8 శాతం చెప్పారన్నారు. ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారన్నారు. సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం, తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం, పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారన్నారు.

ఇసుక రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, రెవెన్యూ ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం, పంచాయతీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం, ఎన్టీఆర్ వైద్య సేవ అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా అవినీతి లేదని 78.5 శాతం తెలిపారన్నారు.

# ఫీజుల దందాకు చెక్.. ఇంజినీరింగ్ కాలేజీలపై సీఎం రేవంత్ రెడ్డి కొరడా

రాబోయే మూడేళ్ల (2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలు) కాలానికి ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజులను ఖరారు చేసేందుకు అధికారులు రూపొందించిన నివేదికను సీఎంకు సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం ఫీజుల పెంపునకు అనుసరిస్తున్న ప్రామాణికత ఏమిటని అధికారులను రేవంత్‌రెడ్డి ప్రశ్నించినట్లు సమాచారం. "ప్రతిసారీ ఫీజులు ఎందుకు పెంచుతున్నారు? కళాశాలలు అందిస్తున్న విద్యా నాణ్యత ఏ స్థాయిలో ఉంది? యాజమాన్యాలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా?" వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. ఫీజుల ఖరారు విషయంలో ఆలస్యమైనా పర్వాలేదని, మరింత లోతుగా, శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. గతంలో, 2016 విద్యా సంవత్సరంలో, నాటి ప్రభుత్వం 40 విజిలెన్స్ బృందాలను ఇంజినీరింగ్ కళాశాలలకు పంపి, రికార్డులను తనిఖీ చేయించిందని సీఎం గుర్తుచేశారు. ఆ విజిలెన్స్ నివేదికలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయని, వాటి ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను కూడా ఆయన అధికారుల నుంచి కోరినట్లు సమాచారం. ఈ చర్చ సందర్భంగా, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశాన్ని అధికారులు ప్రస్తావించగా, ఇంజినీరింగ్ విద్య తరహాలోనే పాఠశాలల ఫీజుల నియంత్రణకు కూడా ఒక సమగ్రమైన చట్టం తీసుకువద్దామని, దీనిపై కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించినట్టు తెలిసింది. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ సీట్ల భర్తీ ప్రక్రియ జులై మొదటి లేదా రెండో వారంలో ప్రారంభం కావాల్సి ఉంది. అప్పటికల్లా ప్రభుత్వం కొత్త ఫీజులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలి. అయితే, ఫీజుల ఖరారుపై మరింత సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించిన నేపథ్యంలో మిగిలిన నెల రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తవుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా కొత్త ఫీజులను సకాలంలో ఖరారు చేయని సందర్భాల్లో, పాత ఫీజులనే వసూలు చేసి, కొత్త ఫీజులు ఖరారైన తర్వాత వ్యత్యాసాన్ని సర్దుబాటు చేసుకునేలా కళాశాలలకు అనుమతిచ్చారు. ఈసారి కూడా అదే విధానాన్ని అనుసరిస్తారా, లేక ఈ సంవత్సరానికి ఫీజుల పెంపును వాయిదా వేస్తారా అనేది తేలాల్సి ఉంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు..

## రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్ : కృష్ణా నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోవడానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగపడిందో, అదే విధంగా గోదావరి జలాలను తరలించుకోవడానికి బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని హరీశ్ రావు విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, కేటీఆర్‌పై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా హరీశ్ రావు తప్పుపట్టారు. "గత రెండు కేంద్ర బడ్జెట్లను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారుతుంటే, తెలంగాణకు మాత్రం గుండు సున్నా దక్కింది. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే అన్నట్లుగా ఢిల్లీ పాలకుల తీరు ఉంది" అని ఆయన అన్నారు. నిధుల కేటాయింపుల్లో, నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి మరీ సహకరిస్తోందని, తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం 2008లో చంద్రబాబు పోరాటం చేశారని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఏకంగా 200 టీఎంసీల నీటితో ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంతటి పోరాటం చేయాలో ఆలోచించాలని హరీశ్ రావు అన్నారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. మీరు ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీనే పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రధానిమోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 16 (శుభోదయం న్యూస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలం పాటు ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించాలని ఆయన నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధిలో పాలుపంచుకుందని నాయకులు పేర్కొన్నారు ఆదివారంఇల్లూరు భవన్ లో భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాలునిర్వహించాలని రాష్ట్ర జిల్లా పార్టీ సూచన మేరకు కాయగూరల మార్కెట్ ఇల్లూరు భవన్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిరంజీవి రెడ్డి ఈ యొక్క కార్యక్రమానికి గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ రంగరాజు రావడం జరిగిందిభారతీయ జనతా పార్టీ అధికారంలో11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత, భారతదేశపు అమృతకాలం, సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 సంవత్సరాల్లో మన దేశం సేవాసుపరిపాలన మరియు పేదల సంక్షేమం వైపు చరిత్ర ప్రోగతిని సాధించింది వారి బలమైన నిర్ణాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రతి సవాలను ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది ప్రపంచంలోనే ఎన్నో అనుచుతుల మధ్య భారతదేశం ఒక అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక శక్తిగా మారుతుంది సబ్ కాసా త్, సబ్కా వికాస్, సబ్కా ప్రయాష్, సబ్కా విశ్వాస్, అందరితో కలిసి (అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి కృషి, అందరి విశ్వాసం,) అనే మంత్రం దేశంలోని ప్రతి పౌరుడిని అభివృద్ధి ప్రధాన ప్రసవంతులుకి తీసుకొచ్చింది గత కాంగ్రెస్ ప్రభుత్వం 70 సంవత్సరాల పరిపాలనలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఆర్థిక వ్యవస్థ సైనిక రంగంలో అనేక విషయాలుగా భారతదేశాన్ని వ్యవస్థను ఎంత నాశనం చేశారు ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఈరోజు భారతదేశమంతటా రోడ్ల నిర్మాణంగాని రైల్వే నిర్మాణాలు గానీ విమానాల నిర్మాణాలు గానీ ఈ వ్యవస్థలన్నీ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయి నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి 98% అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినారు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లే దానికోసం అనేక శాతం నిధులు కేటాయిస్తున్నారు ఈ రాష్ట్రం భవిష్యత్ కేంద్ర ప్రభుత్వం సహకారాలతో ఈ రాష్ట్రాన్ని ఒక భారతీయ జనతా పార్టీని అభివృద్ధి చేయగలదు ఈరోజు ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నారు ఈయన ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుంది దేశంలోనే ఉన్నటువంటి ప్రజలందరూ సురక్షితంగా ఉంటారు దేశం కూడా అభివృద్ధిలో ఆర్థిక వ్యవస్థలో ముందుంటుందని ఆశిస్తున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కన్నంపల్లి చిరంజీవి రెడ్డి ఈ కార్యక్రమం కి ఇంచార్జ్ శ్రీ రంగరాజు పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ వాసం రవిబాబు అశోక్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిమి రామాంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట రాఘవ దాసరి శ్రీనివాసులు సీనియర్ నాయకులు పశుప్పుల హరినాథ్ పి పురంధర్ , నాగు సముద్రం శ్రీదేవి,లావణ్య, సతీష్ చౌదరి యస్ శివ శంకర్ , శ్రీరాములు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో తండ్రికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన కూతుళ్లు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 16 (శుభోదయం న్యూస్) : ఫాదర్స్ డే సందర్భంగా రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రహిమాన్ కూతుర్లు రక్తదానం చేసి తన తండ్రికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన పెద్ద కూతురు టంగుటూరి రేష్మ బి పాజిటివ్ ఐదోసారి రక్తదానం చేశారు చిన్న కూతురు టంగుటూరు రోషిని ఏ పాజిటివ్ రక్తం కాక మూడోసారి రక్తదానం చేయడం విశేషం.

# మా ఆకలి మంటలు తీర్చండి : జేఏసీ జిల్లా అధ్యక్షుడు సురేష్




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 16 (శుభోదయం న్యూస్) : మా ఆకలి మంటలు తీర్చండి సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి ఇప్పుడు ఇస్తున్న ఈ 13000 మా కుటుంబ పోషణకుసరిపోవడం లేదు మేము ఎట్లా బతకాలి అంటూ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో వందలాది మంది మున్సిపల్ అవుట్ స్కోర్ ఇంజనీర్ ఉద్యోగులు వారి కుటుంబాలను ప్రభుత్వం ఇచ్చే 13 వేల వేతనంతో ఎలా పోషించుకోవాలో అర్థం కాక భయాందోళనకు గురవుతున్నారు అన్నారు తాము ప్రతిరోజు ధర్నాకు దిగుతూ ఈ సమస్యను ప్రజలు దృష్టికి తీసుకుపోతున్న ప్రభుత్వం ఏమాత్రం కనికరం చూపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు తమకు 26 వేల కనీస వేతనాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగ 15,550మంది అవుట్ స్కోరింగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు ప్రభుత్వం ఇలా పట్టించుకోకుండా మొండికి వేస్తే తాము 22వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

## నూతన పథకం శ్రీనిధి ద్వారా రుణాలు పంపిణీకి త్వరలో శ్రీకారం : మాజీ కౌన్సిలర్ అంజి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 16 (శుభోదయం న్యూస్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నదని ఇందులో భాగంగా తల్లికి వందనం ఎంతమంది ఇంట్లో ఉంటే అంత మందికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ అంజి అన్నారు ఆదివారం 29,30 వార్డులలో పొదుపు మహిళా సంఘాల సమైక్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు ఇప్పటివరకు తల్లికి వందనం ద్వారా నగదు పడిన వారందరూ తమ ఖాతాల ద్వారా తెలుసుకున్నారని నగదు పడినవారు ఉంటే వారు కూడా తొందర్లోనే నగదు వారి ఖాతాలో జమ అవుతుందని ఆయన అన్నారు దీంతోపాటు మహిళల కోసం కుటుంబ ప్రభుత్వం నూతన పథకం శ్రీనిధి ద్వారా రుణాలను అతి తక్కువ వడ్డీకే పంపిణీ చేయాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని దీని ద్వారా ఉన్నత చదువులకు పిల్లల పెళ్లిళ్లకు ఈ రుణాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు.

## ఘనంగా ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ నూతన చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్ , బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ కి మంత్రులు ఫరూక్ , బీసీ జనార్ధన్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రగతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలియజేశారు. డీసీఎంఎస్ ఛైర్మన్ పదవి బీసీ వర్గానికి చెందిన నాగేశ్వర్ యాదవ్ కి దక్కడం, తెలుగుదేశం పార్టీ బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీకి అంకితమై సేవలందించిన నాయకులకు, కార్యకర్తలకు మరిన్ని పదవులు కల్పించనున్నట్టు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే పరిశ్రమ" అని ఆయన పేర్కొంటూ వై. నాగేశ్వర్ యాదవ్ యువకుడిగా ఉన్న సమయం నుండి పార్టీకి అంకితంగా పనిచేసి, ప్రజలతో ఉన్న బంధాన్ని కొనసాగిస్తూ ఈ పదవికి అర్హత సాధించారని కొనియాడారు. అదేవిధంగా రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నూతన ఛైర్మన్ కృషి చెయ్యాలని ఈ సందర్భంగా వారికీ సూచించారు. అనంతరం వై నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కేడీసీసీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి , కర్నూల్ జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి , నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ , విత్తనావృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరపల్లి గ్రామం విగ్రహ ప్రతిష్ట 41రోజులు పూర్తయిన సందర్భంగా జాతర...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్- శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా పోరుమామిళ్ల మండలము దాసరి పల్లె గ్రామములో వెలసిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమము జరిగి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా వైస్సార్సీపీ సీనియర్ నాయకులు శ్రీ చెన్ను వెంకటసుబ్బయ్య, వారి కుమారులు పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు శ్రీ సి. రాజశేఖర్, శ్రీ సి. నాగేంద్ర (టీచర్) శ్రీ సి. రవి (టీచర్), మరియు శ్రీ యనమల మద్దెయ్య (టీచర్) ఏర్పాటు చేసిన విందు కార్యక్రమములో పాల్గొన్న బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి మరియు బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మంగారిమఠం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేటు ఉద్యోగులదే హవా...




బద్వేల్, నియోజవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): సంవత్సరాలకొద్దీ ప్రైవేట్ గా ఉద్యోగాలు చేస్తూ వచ్చిన అధికారులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ, కార్యాలయంలోని సమాచారము బయట వ్యక్తులకు చేరవేస్తున్నారు అన్నట్లుగా ప్రచారం జోరుగా కొనసాగుతుంది. కార్యాలయం సంబంధించిన కొంత డేటా మొత్తం కూడా తమ చేతుల్లోనే పెట్టుకొని కబ్జాదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లుగా సమాచారం ప్రభుత్వ ఉద్యోగుల కంటే కూడా వీరిదే పెత్తనం ఎక్కువైంది అనడంలో అతిశయోక్తి లేదు ఇన్ని సంవత్సరాలు నుండి ప్రభుత్వం ఎందుకు ప్రభుత్వ ఉద్యోగులు నియమించలేదు అర్థం కాని పరిస్థితి నేటికీ కార్యాలయం ప్రైవేటు వ్యక్తుల మీద ఆధారపడి పని చేయించుకుంటున్నటువంటి పరిస్థితి జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మార్పులు చేయకపోతే భవిష్యత్తులో అనేక అవకతవకులు జరిగే అవకాశం ఉంది.

## శ్రీరామ సీత హనుమాన్ విగ్రహ ప్రతిష్టలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): పోరుమామిళ్ల మండలంలోని దాసరి పల్లె గ్రామంలో వెలసిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ముగిసి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా, మండల వైస్ ఎంపీపీ రాజశేఖర్, శ్రీ పీరయ్య మరియు వారి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గార్లు వారితోపాటు మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, మండల కన్వీనర్ సీఎం భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, పార్టీ సీనియర్ నాయకులు మాబు, కృష్ణారెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ, భాష, సయ్యద్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## . భర్త చేతిలో భార్య బలి పరారీలో భర్త......



బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం సుంకేసుల పల్లె గ్రామంలో వివాహిత మహాలక్ష్మి(25) అనుమానస్పద మృతి... భర్త చంపాడని తల్లిదండ్రుల ఆరోపణ...పరారీలో ఉన్న భర్త చెముదురి నరేంద్ర...మృతురాలికి ఇద్దరు కుమారులు...కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోరుమామిళ్ల పోలీసులు...

## హద్దు మీరితే కఠిన చర్యలు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ట్రైనీ డిఎస్పి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 16 (శుభోదయం న్యూస్): హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని గుంతకల్ ట్రైనీడిఎస్పి అసరాఫ్ అలీ హెచ్చరించారు ఆదివారం సాయంత్రం రూరల్ పోలీస్




స్టేషన్లో పరిధిలోని రౌడీషీటర్లకుకౌన్సిలింగ్ చేసి,ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా,ప్రశాంతమైన జీవనం గడపాలని సూచించారు అలాగే గుత్తి రోడ్ లోని పలు వాహనాలను తనిఖీ చేశారు వాహనాలకు సంబంధించిన సరైన రికార్డ్స్ లేని వాటికి జరిమానా విధించారు.

# ఇరువురి మధ్య ఘర్షణ



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం (మొలకలపూండ్ల గ్రామం, సైదాపురం మండలం) ఈ రోజు సాయంత్రం 5గ సమయంలో పచ్చికాయల. శ్రీనివాసులు మరియు భార్య శైలమ్మ ఇద్దరు తమ పంట పొలాన్ని సర్వే సేస్తుండగా. పచ్చికాయల సుబ్బారావు పచ్చికాయల శ్రీహరి సుబ్బమ్మ సిద్దమ్మ మరియు ప్రీతి ఈ అయిదుగురు వచ్చి శ్రీనివాసులు శైలమ్మ ల పై మారణ ఆయుధాలతో దాడి చేసినారు. సుబ్బారావు శ్రీనివాసులును గడ్డపారతో తలపై కొట్టగా శ్రీనివాసులు తల పగిలి ఆపస్మరక స్థితిలో పడిపోయినాడు అతని భార్య అయినా శైలమ్మ పై కర్రలతో దాడి చేసి గాయపరిచినారు. శ్రీనివాసులును గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా తలకు బలమైన గాయం కాగా ఐదు కుట్లు పడ్డాయని, ప్రస్తుతం చికిత్స చేయించుకుంటున్నాడు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు ఘన సత్కారం

### గజ్వేల్ నియోజకవర్గ రాజకీయాలపై ఆరా ఘనంగా సత్కరించిన భూమ్ రెడ్డి హనుమంత్ రెడ్డి



వర్గల్, మండల రిపోర్టర్ - విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జూన్ 15: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు కరీంనగర్ పర్యటన లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని గౌరారం స్టేజి వద్ద వర్గల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయ పరిస్థితులపై హనుమంత్ రెడ్డి తో ఆరా తీశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజీ నుండి ప్రధాన కాలువలకు సాగు నీరు విడుదల చేసిన ప్రజాప్రతినిధులు, సాగు నీటి సంఘాల నేతలు, అధికారులు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :ఈరోజు ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రకాశం బ్యారేజీ దిగువున హెడ్ రెగ్యులేటర్ నుండి ప్రధాన కాలువలకు సాగునీరు విడుదల చేసిన ప్రభుత్వవిప్ మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు, ప్రభుత్వ విప్ మరియు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర



అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ వల్లూరి పల్లి గణేశ్ తదితరులు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కె.నరసింహ మూర్తి, చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ లు రావెళ్ళ రవికిరణ్, బి. ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలచే పాలాభిషేకం




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఈరోజుకూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం హామీలో భాగంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరియు శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పిలుపుమేరకు మహిళలచే పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు మహిళలు అభిమానులు.

## వ్యక్తిగత విమర్శలు తగవు
## వైకాపా మండల కన్వీనర్ వ్యాఖ్యాలను ఖండించిన తెదేపా నాయకులు

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, జూన్ 15 (శుభోదయం న్యూస్) : వ్యక్తిగత విమర్శలు తగవని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రవికుమార్ రెడ్డి పై మండల తెదేపా మాజీ జెడ్పిటిసి



సభ్యులు నాగభూషణ్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఒక వ్యక్తిపై వైకాపా నాయకులు వ్యక్తిగతంగా విమర్శించడం తగదన్నారు. గత మూడు రోజుల క్రితం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సంవత్సర విజయోత్సవ కార్యక్రమంలో తెదేపా చేసిన అభివృద్ధిని మాత్రమే ప్రజలకు మీడియా ద్వారా తెలిపామన్నారు. కానీ మీరు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు. మాజీ జెడ్పిటిసి,సీనియర్ నాయకుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాజకీయాలు శాశ్వతం కాదని వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. మాజీ ఎంపీపీ మహబూబ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ఈ ప్రభుత్వం ఏమిస్తుందో గ్రహించి మాట్లాడాలని సూచించారు. వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడి దిగజారుడు రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. గత ప్రభుత్వ పాలనపై ఈ ప్రభుత్వ పాలనపై చర్చలకు రమ్మని సవాల్ విసిరారు. అనంతరం మాజీ జడ్పిటిసి నాగభూషణ్ నాయుడు మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమం గురించి మాత్రమే మాట్లాడితే తమరు వ్యక్తిగతంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. తమపై గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులు బనాయించి నీచపు రాజకీయాలు చేసిందన్నారు. మరొక్కసారి రౌడీ షీటర్ వంటి పదాలతో దూషిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెదేపాలోకిపై వస్తానని మోసం చేసి కండువా కప్పుకొని కేవలం రెండు గంటల్లోనే ఊసరవెల్లి లాగా పార్టీ మారినప్పుడు మా నాయకుడు కందికుంట వెంకటప్రసాద్ దగ్గర ఎన్ని లక్షలు తీసుకున్నావని ప్రశ్నించారు. అటువంటి నీచపు రాజకీయాలు తాము చేయలేదన్నారు. నిక్కరసుగా తెదేపా పార్టీ ఏర్పడినప్పటి నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నామన్నారు. మీ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి సైతం మిమ్మల్ని నమ్మలేదన్నారు. మా నాయకుడు కందికుంట వెంకటప్రసాద్ ఏ రోజు ఏ ఒక్క కార్యకర్తను కూడా ఏ ఒక్క నాయకుడిని కూడా బయటికి పొమ్మన్న చరిత్ర లేదన్నారు. కట్టిన ఇళ్లపై నకిలీ పట్టాలు తయారుచేసుకొని రుణాలు పొందిన మీరు మా గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పందంగా ఉందన్నారు. గతంలో ఏం జరిగిందో మీరు ఎవరిపైన అక్రమ కేసులు బనాయించారో ఒకసారి గుర్తుకు చేసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అశ్వర్థ నాయుడు,అంజనప్ప,కే.రమణారెడ్డి,బార్ బషీర్ అహ్మద్,కల్లిపల్లి రమణ, లక్ష్మీపతి నాయుడు,దేవేంద్ర, దేవళం వేణు,గుత్తి చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : విజయవాడ రూరల్ మండలంలోని పైపుల రోడ్డు జంక్షన్ లో గల ఆర్ఆర్ఆర్ కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఘనంగా



నిర్వహించినట్లు ఎన్నికల అధికారి, ప్రముఖ న్యాయవాది షేక్ నసీమా తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోట కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శిగా పోకతోట శివకృష్ణ, కోశాధికారిగా గంట రవి కిషోర్ లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి షేక్ నసీమా తెలిపారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా అమెచుర్ డాన్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్




ఇండియా సెక్రెటరీ జనరల్ భిశ్వజిత్ మహంతి, ఉపాధ్యక్షులు శుభ్రంత శేఖర్ సింగ్ పాల్గొని అత్యంత పారదర్శకంగా ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ



జనరల్ బిశ్వజిత్ మహంతి మాట్లాడుతూ డాన్స్ అనేది ఒక కళ అని ఇది అంతర్జాతీయ, ఒలంపిక్ అసోసియేషన్ తో గుర్తింపు పొందిందని ప్రస్తుతం డాన్స్ ను కూడా చాలామంది వృత్తిగా చేసుకొని జీవనోపాధి గా కొనసాగిస్తున్నారని అన్నారు. డాన్స్ అంటే కేవలం కుప్పిగంతులు మాత్రం కాదని ఎంతోమందికి డాన్స్ అనేది ఒక జీవనోపాధిగా ఉపయోగపడుతుంది అని అన్నారు. అతి త్వరలో విజయవాడలో జాతీయ డాన్స్ పోటీలను నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కోట కృష్ణమోహన్, పోకతోట శివకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చూర్ ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సుబరంత శేఖర్ సింగ్ మాట్లాడుతూ డాన్స్ అని కూడా భారతదేశ ప్రభుత్వం ఒక క్రీడగా గుర్తించి ఆదరించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. డాన్స్ ని కూడా ఒక వృత్తిగా చేసుకుని కొనసాగుతున్న ఎంతోమంది కొరియోగ్రాఫర్సుకి, శిక్షకులకు ఆంధ్రప్రదేశ్ డాన్స్ పోర్ట్ అసోసియేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన డాన్స్ పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా వికసిత్ భారత సంకల్ప సభ



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, జూన్ 15 (శుభోదయం న్యూస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు కమ్మల వేమనారాయణ ఆధ్వర్యంలో స్థానిక గీతా మందిరంలో ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టిటి ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాటు దేశ ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఉచిత బియ్యం, ఆవాస్ యోజన, జనధన అకౌంట్, ఆయుష్మాన్ భారత్, వంటి పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేతివృత్తుల వారికి వికసిత్ భారత్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కసెట్టి రామ్మోహన్,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బార్ ఇంతియాజ్, డి.రఘునాథ్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవు ల్లా, వై.రఘునాథ్ రెడ్డి,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మూడే గణేష్ నాయక్, జెరిపిటి శంకర్,ఇందుకూరి బయారెడ్డి,రమణ, అరిగి రెడ్డప్ప,అకుప్ప తదితరులు పాల్గొన్నారు.

### రచయిత, గాయకుడు గజ్జలకొండ
## బాలు రచించి గానం చేసిన....
### భక్తిరస సంకీర్తనలు ఆడియో సిడి ఆవిష్కరణ సభ




ఒంగోలు, శుభోదయం న్యూస్: రచయిత, గాయకుడు గజ్జలకొండ బాలు రచించి గానం చేసిన భక్తిరస సంకీర్తనలు ఆడియో సిడి ఆవిష్కరణ సభ కర్నూల్ రోడ్డులోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంలో జరిగింది. దేవస్థానం శాశ్వత ధర్మకర్త పేలప్రోలు రామకృష్ణ పరమహంస సిడిని ఆవిష్కరించి శుభాశీస్సులు అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ కవి పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ భగవంతుని పట్టుకోవాలంటే భక్తికి మించిన మార్గం మరొకటి లేదని, నాదోపాసన ద్వారా భగవంతుడులో ఐక్యమైపోయిన త్యాగరాజస్వామి, అన్నమయ్య, రామదాసు లాంటివారు చరిత్రలో ఎందరో ఉన్నారని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ వివేకానంద మాట్లాడుతూ ఈ సీడీలో 12 భక్తి గీతాలు ఉన్నాయని అందరూ పాడుకునే విధంగా రూపొందించిన గాయకుడు బాలుని అభినందించారు. కర్నూల్ రోడ్డు బ్రహ్మంగారి దేవస్థానం శాశ్వత ధర్మకర్త పేలప్రోలు బ్రహ్మానందం మాట్లాడుతూ కలియుగంలో ధర్మం నాలుగు పాదాల మీద నడవాలంటే భక్తికి మించిన సాధనం లేదని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మి కిష్టయ్య సినీ నిర్మాత పెనుబోతు భాస్కరరావు గాయనీయమని చల్లా నాగేశ్వరమ్మ, మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు బ్రహ్మంగారి దేవస్థానం అర్చక స్వామి ఇంకొల్లు మధుసూదనాచార్యులు. మార్నెని సుబ్బారావు. బివి రాఘవులు. బొగ్గు సింగయ్య తదితరులు పాల్గొన్నారు. రచయిత, గాయకుడు గజ్జలకొండ బాలును పలువురు అభినందించారు.

## అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ గా దారా మనోజ్



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో ఆదివారం జరిగిన అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ ఎన్నికల్లో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ గా దారా మనోజ్ కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం జై భీమ్ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనే నినాదాలతో ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు యూత్ సభ్యులందరూ చేరుకొని పాలాభిషేకం చేసి నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన దారా మనోజ్ గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు యూత్ సభ్యులు విగ్రహానికి పూలమాలు సమర్పించారు. ఈ సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ దారా మనోజ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూ అంబేద్కర్ యూత్ సహకారంతో యూత్ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం గ్రామ పెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు దారా మనోజ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ లీడర్ తలారి సతీష్, అంబేద్కర్ యూత్ పెద్దలు ముంగాముదుగు ప్రభాకర్, బొంతు రామకృష్ణ, చాబత్తుల శ్రీను, సిరిశెట్టి రాఘవులు, బొంతు రవితేజ, వాసబత్తుల గంగాధర్, సిద్దేసి వెంకటేశ్వరరావు యూత్ సభ్యులు మానుకొండ మాధవ్, చాబత్తుల అరుణ్ కుమార్, మర్రి రాజేష్, గడ్డం జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం

సంపాదకీయం

# ప్రగతికి కులవ్యవస్థే అడ్డుగోడ

## (విశ్లేషణ)

'ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి ఎక్కడైతే కొన్ని హక్కులు అనుభవిస్తున్నారో అక్కడి నుంచి వారిని తొలగించే ప్రయత్నం జరుగుతున్నది. అందులో భాగంగానే పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు. దీనిని కేవలం ప్రైవేటైజేషన్ అనుకోవద్దు. ఇది డీ దళత్ ఫికేషన్, డీ ఒబిసి ఫికేషన్ అనాలి. ఎందుకంటే ఆయా వర్గాలను అవకాశాల నుంచి దూరం చేస్తున్నారు" అని కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. గత నాలుగు రోజుల క్రితం ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థులతో అదే క్యాంపస్‌లో కలుసుకొని మాట్లాడుతూ, "మీరు ప్రతి చోటా భాగస్వామ్యం గురించి, అవకాశాల గురించి మాట్లాడుతున్నారు. వాటిని కల్పించే అధికారం గురించి మాట్లాడాలి. కేవలం అవకాశాల గురించి ఆలోచిస్తే ప్రయాజనం లేదు. ఉదాహరణకు విద్యార్థులుగా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు చాలా మంది ఉన్నారు. కానీ ప్రొఫెసర్లలో ఎవ్వరూ లేరని మీరే చెబుతున్నారు. అటువంటిప్పుడు మీరు సరైన మార్గదర్శకత్వం పొందలేరు" అని తన సమాధానంలో రాహుల్ చెప్పారు. ఈ సంభాషణ ఇప్పుడు చాలా చోట్ల చర్చనీయాంశంగా మారింది. అదే విధంగా మరొక విషయాన్ని రాహుల్‌గాంధీ, ప్రత్యేకంగా పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక వనరులున్న రంగాలు ముఖ్యంగా కార్పొరేట్లు, కాంట్రాక్టు పనుల కేవలం కొన్ని సెక్షన్ల చేతుల్లో ఉన్నాయని, ఈ విషయం లెక్కలతో సహా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో తేలిందని కూడా ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు ఎస్‌సి, ఎస్‌టి ఒబిసిలకు అవకాశాలను అందకుండా చేయడం, నిర్ణయాధికారం కలిగిన పదవుల్లో, హోదాల్లో వారికి స్థానం కల్పించకపోవడం వల్ల ఈ వర్గాలు రోజురోజుకు ఇంకా ఇంకా దిగజారిపోతున్నాయి. ఇది వాస్తవం. ముఖ్యంగా జ్ఞానానికి, ఆర్థిక రాజకీయ అధికారానికి దూరంగా ఉంచే ప్రక్రియ గత రెండు వేల ఏళ్ళుగా కొనసాగుతున్నది. భారతదేశ చరిత్రను మనం చాలా సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే ఈ విషయాలు మనం అర్థం కాగలవు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాజ్యం ఏలుతున్నది కుల వ్యవస్థ రక్షకులు మాత్రమే. తాము ఏ స్థానంలో ఉన్నామో ఆ స్థానాలనకు ప్రమాదం వాటిల్లకుండా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మనువాదం అనేది నాటికి, నేటికీ ఆధిపత్యంలోనే ఉన్నది. కొంత మంది మేధావులు మనుధర్మాన్ని మానవ ధర్మంలో రాజనీతి, ఆర్థిక శాస్త్రంగా పేర్కొంటూ, దానిని విమర్శించిన వాళ్ళ మీద మూకుమ్మడి దాడులు చేస్తున్నారు. కొన్ని సార్లు భౌతికంగా కూడా దాడులకు పాల్పడుతున్నారు. అయితే ఇప్పుడు ఆర్థిక వనరులకు, జ్ఞాన సముపార్జనకు, రాజకీయ హక్కుగా అవకాశం కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మనుధర్మంలో ఆ రోజు అంటరాని కులంగా చెప్పుకున్న చంఢాల జాతికి పెట్టిన ఆంక్షలను పరిశీలిస్తే మనకు ఈ కుల వ్యవస్థ వేదాలు ప్రబోధించే వర్ణవ్యవస్థ ఈనాటికి మరొక రూపంలో ఉనికిలోనే ఉన్నది. 'చంఢాల, స్వపక జాతులు ఊరి బయటనే ఉండాలి. చనిపోయిన జంతువుల మాంసాన్నే తినాలి. శవాల మీద వస్త్రాల ధరించాలి. వీరిని ఎవరూ తాకకూడదు. ఎటువంటి ఇళ్ళు, జాగా ఉండడానికి లేదు. శ్మశానాలలోనే నివసించాలి" ఇది చాలా స్పష్టంగా మనుస్మృతిలో పేర్కొన్నారు. అంటే ఒక రకంగా వీరికి ఎటువంటి జ్ఞానం, వనరులు ఉండడానికి వీలు లేదు. శూద్రులు విషయానికొస్తే, వీళ్ళు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలకు సేవ చేయడమే వీరి పరమావధి. చదువు, ఇతర విశ్వ విజ్ఞానం వీరు నేర్చుకోకూడదు. వీరికి ఎవ్వరూ బోధించకూడదు. ఇందులో వృత్తి పని వారి సేవలుంటాయి. వారి శ్రమతో మిగతా మూడు కులాలను సేవించాలి. నైపుణ్యం కలిగిన వృత్తి పని వారు ఉన్నప్పటికీ, వాటి ఆదాయ వనరుల మీద వారికి అంతగా హక్కులుండవు. అదే నేటికీ కొనసాగుతున్నది. ముఖ్యంగా భూమి, ఆర్థిక వనరులు వీరికి అందాల్సిన స్థాయిలో అందడం లేదు. ముఖ్యంగా దళితుల విషయానికొస్తే, పురాతన కాలం నుంచి ఎన్నో నిషేధాలు, ఆంక్షలు ఎదుర్కొనప్పటికీ, వాటిని అధిగమించి జీవిస్తూ ఈ సమాజాభివృద్ధికి పాటు పడుతూనే ఉన్నారు. భూమిని సాగు యోగ్యంగా చేసి, నీటి వనరులను సృష్టించి, వాటిని నిర్వహించి వ్యవసాయానికి తమ రక్తాన్ని, చెమటను అందించిన దళితులు ఇప్పటికీ భూమిని హక్కుగా పొందలేకపోతున్నారు. ఇప్పటికే ఉన్న భూములను కోల్పోతున్నారు. అంతేకాకుండా సమాజంలో సమాన హక్కులు ఉండాలని ఎన్నో ఏళ్లు ఎంతో మంది పోరాడి ఒక మార్గానికివస్తే ఆ హక్కు అందుకుందామంటే, అవి నిరుపయోగంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఏ అవకాశాలను అందుకుందామని వస్తే అవి నిరుపయోగం అవుతున్నాయి. కొన్నికులాలు వీళ్లతో భాగస్వామ్యం పంచుకోలేక మరో ప్రపంచాన్ని సృష్టించుకుంటున్నారు. ఉదాహరణకు, **1950** రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత చట్టపరంగా అందరికీ ఒకే బడిలో చదువుకునే అవకాశం వచ్చింది. అయితే అది ఎంతో కాలం సాగలేదు. ఇరవై సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం నిర్వహించే పాఠశాలలు, కళాశాలల నుంచి వెళ్లిపోయి తమ కోసమేనన్నట్టుగా ప్రైవేటు విద్యా వ్యవస్థలను నెలకొల్పుకున్నారు. సర్కారు విద్యా సంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, కొన్ని బిసి కులాల పిల్లలకు పరిమితమయ్యాయి. ఒకనాడు విశ్వవిద్యాలయాలు అన్ని కులాల విద్యార్థులు చదువుకునేవారు. ఇప్పుడు ప్రభుత్వం నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలు ఎస్‌సి, ఎస్‌టి, కొన్ని బిసి కులాలకే పరిమితం. సర్కారు విశ్వ విద్యాలయాలు నిధులు, సిబ్బంది, ఆధునిక వసతులు ఉండవు. ఆధిపత్య కులాలు చదువుకునే ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో అత్యాధునిక వసతులు ఉంటాయి. అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అందరూ ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లేవారు. అప్పుడు అవి సమర్థవంతంగా పని చేసేవి. అక్కడికి కింద కులాలవాళ్లు, తక్కువ కులాల వాళ్లు రావడం మొదలై వాళ్లు పడుకునే మంచాల మీద తాము పడుకోవడం నీచమని భావించి ప్రైవేటు వైద్య వ్యవస్థను తీసుకొచ్చారు. దానితో ప్రభుత్వ వైద్యశాలలు పనికి రాకుండా పోయాయి. ఈగలు, దోమలు, పనికిరాని పరికరాలు, పని చేయని వైద్యుల స్థావరాలుగా మారిపోయాయి. అదే విధంగా పబ్లిక్ రంగ సంస్థలు. ఎంతో కొంత చదువుకొని ఉద్యోగాలకు వస్తే **1970** ప్రాంతం వరకు అన్ని ప్రైవేటు పరిశ్రమలే. **1970** తర్వాత అప్పటి ప్రధాన మంత్రి చాలా రంగాల్లో పబ్లిక్ రంగ సంస్థలను నెలకొల్పింది. అందులో రిజర్వేషన్లు ఉండడం వల్ల ఎస్‌సి, ఎస్‌టిలు ఉద్యోగాలు పొందారు. కాని ఆ సంబరం ఎక్కువ కాలం లేదు. **1970** తర్వాత ఆర్థిక సంక్షోభం పేరు చెప్పి ప్రైవేటు రంగానికి గేట్లు తెరిచారు. **2000** సంవత్సరం తర్వాత పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వేగం పెంచారు. ఇప్పుడు అది మొత్తం పబ్లిక్ రంగ సంస్థ అనే పదం లేకుండా చేస్తునానరు. దీనితో తేలేదేమిటంటే, కుల వ్యవస్థ ప్రతిపాదించిన నిచ్చెన మెట్ల వ్యవస్థ అదే గ్రేడింగ్‌ను కొనసాగిస్తున్నది. సమాజంలో ఉన్న చట్టాలు, రాజ్యాంగ హక్కులు అన్ని కుల వ్యవస్థ శక్తి ముందు, మనుస్మృతి ప్రభావం ముందు దూదిపింజల్లా తేలిపోతున్నాయి. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ఈ దేశంలో కుల వ్యవస్థను నిర్మూలించకుండా ఎటువంటి ప్రగతి అనుకున్న స్థాయిలో సాధించలేమని తేలుతున్నది.

# దక్షిణాదికి పాకిన జ్యోతి లీలలు!
# ముఖ్యమంత్రి మేనల్లుడికి జ్యోతితో ఏంటి సంబంధం?




యూట్యూట్ వీడియోల పేరిట.. సోషల్ మీడియాలో భారీ క్రేజ్ సంపాదించుకున్న జ్యోతి మల్హోత్రా.. ఆ ముసుగులో దేశద్రోహానికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఆమెను దర్యాప్తు సంస్థలు విచారిస్తున్నాయి. పాక్ నిఘా సంస్థలకు.. దేశానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందిస్తున్నారన్న ఆరోపణలతో అరెస్టయిన జ్యోతి మల్హోత్రా.. కేవలం ఉత్తరాదిలోనే కాదు, దక్షిణాదిలోనూ తన నెట్‌వర్క్ కలిగి ఉన్నారనే ముచ్చట లేటెస్టుగా వెలుగుచూసింది. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు కె.సురేంద్రన్ చేసిన ఆరోపణలే దీనికి బలం చేకూరుస్తోంది. ఈ వ్యవహారం అటు తిరిగి, ఇటు తిరిగి.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కాంపౌండ్ దగ్గరకు చేరడం.. చర్చనీయాంశంగా మారింది. సీఎం పినరయి దగ్గర బంధువులకు.. జ్యోతితో సంబంధాలున్నాయనే మాట.. రాజకీయవర్గాల్లో కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో కేరళ బీజేపీ నాయకుడు కె. సురేంద్రన్ చేసిన పోస్టు.. ఇప్పుడు సంచలనంగా మారింది. కేరళ సీఎం పినరయి విజయన్ మేనల్లుడు, రియాస్ నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ పర్యటనకు స్పాన్సర్ చేసిందన్నది ఆయన పోస్టు సారాంశం. ఈ పర్యటనలో ఆమె ఎవరిని కలిసింది? ఎక్కడికి వెళ్లింది? అసలు ఆమె అజెండా ఏంటి? పాక్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తికి కేరళలో రెడ్ కార్పెట్ ఎందుకు వేశారు?' అని సురేంద్రన్ ఎక్స్ వేదికగా ప్రశ్నించడం దుమారం రేపుతోంది. సాధారణంగానే కేరళ మంచి పర్యాటక ప్రదేశం. విత్ పర్మిషన్ అక్కడ ఎవరు పర్యటించినా అభ్యంతరం లేదు. కానీ, దాదాపుగా దేశద్రోహం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతి మల్హోత్రా లాంటివారు.. కేరళకు ఎందుకు వెళ్లారన్నదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అందులోనూ, ఆమెకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మహ్మద్ రియాజ్ స్పాన్సర్ చేయడం%ా% మరింత హాట్ న్యూస్‌గా మారింది. ఆయన సీఎం విజయన్‌కు మేనల్లుడు కావడంతో.. వివాదం ముదిరింది. ఈ వ్యవహారంలో.. అక్కడి ప్రభుత్వంపై ప్రశ్నలు సంధిస్తోంది బీజేపీ. జ్యోతి మల్హోత్రాపై బీజేపీ కేరళ మాజీ అధ్యక్షుడు చేసిన సంచలన ఆరోపణలు.. ఇప్పుడు దక్షిణాదిలో కొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. సౌత్‌లోనూ స్పై జ్యోతి నెట్‌వర్క్ ఉండొచ్చన్న అనుమానాలు మొదలయ్యాయి. ఈ పాకిస్తాన్ గూఢచారికి సౌత్‌లో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నాయి నిఘా సంస్థలు. ఏకంగా సీఎం అల్లుడు, రాష్ట్ర పర్యాటక మంత్రి మహమ్మద్ రియాస్ స్వయంగా.. పర్యాటక శాఖ నిధుల నుంచే అమె టూర్‌కు స్పాన్సర్ చేశారనే ముచ్చట సంచలనం సృష్టిస్తోంది. దీంతో దక్షిణాదిలోనూ ఆమె నెట్‌వర్క్ మామూలుగా లేదన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో విచారణ బృందాలు సైలెంట్‌గా కూపీలాగుతున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే.. జ్యోతికి సంబంధించి మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. తీగ లాగితే డొంక కదిలినట్టు.. ఇటీవల జ్యోతి కథలు ఒడిశాలోనూ బయటకు వచ్చాయి. అక్కడి పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్ని కూడా ఆమె సందర్శించినట్లు పూరి క్రైమ్? బ్రాంచ్? నిర్ధారించింది. ఒడిశాకు చెందిన యూట్యూబర్ ప్రియాంక సహబిని విచారించగా ఈ విషయం వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. ప్రియాంక-జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లినట్టు క్రైమ్ బ్రాంచ్ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పుడు వీరిద్దరూ తీసిన వీడియో ఫుటేజీపైనే దర్యాప్తు కొనసాగుతోంది. అసలు జ్యోతి-ప్రియాంక ల మధ్య సంబంధం ఏంటీ? ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు? వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో విచారణ జరుగుతోంది. వారిద్దరూ కలిసి తిరిగిన ప్రదేశాలన్నింటికీ.. ప్రత్యేక దర్యాప్తు బృందాలు వెళ్లినట్టు తెలుస్తోంది. ఇప్పటికే జ్యోతి వ్యవహారంలో కీలక విషయాలు వెలుగు చూశాయి. ట్రావెల్ విత్ జో పేరిట యూట్యూబ్ చానెల్ నిర్వహిస్తున్న ఆమె.. 2023లో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లినప్పుడు.. అక్కడి హైకమిషన్ ఉద్యోగి డానిష్‌ను పరిచయం చేసుకుంది. ఆ తర్వాత పాక్ గూఢచర్య సంస్థల ప్రతినిధులతోనూ ఆమె సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలోనూ జ్యోతి.. డానిష్‌తో టచ్‌లో ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలతోనే ఆమెను అరెస్టు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఆమెకు ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లు, ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు ఆరోపణలు రావడంతో.. ఆ దిశగానూ విచారణ జరుపుతున్నారు. ఇదే కేసులో ఇటీవల పాకిస్థాన్ నిఘా సంస్థ ఏజెంట్లకు భారతీయ మొబైల్ సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న ఖాసిం అనే వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు గూఢచర్యం చేసిన ఆరోపణలపై ఖాసిం సోదరుడు హసిన్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కొత్తగా దక్షిణాదిలోనూ జ్యోతి లింకులు బయటపడటంతో.. ఈ వ్యవహారంలో ఇంకెన్ని కొత్త కోణాలు బయటకు వస్తాయోనన్న ఆసక్తి ఏర్పడింది.

# టీబీజేపీ నూతన అధ్యక్షుడు ఎవరు?
# కీలక వర్క్‌షాప్.. బండి సంజయ్ ఏమన్నారంటే..



తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి నియామకం కమలం పార్టీ చాలెంజ్‌గా మారింది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఇవాళ హైదరాబాద్ వేదికగా జరగబోతోన్న తెలంగాణ బీజేపీ వర్క్‌షాప్ ఆసక్తి రేపుతోంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్‌లో కీలక వర్క్‌షాప్ నిర్వహించబోతోంది. ఈ సమావేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లు అభయ్‌పాటిల్, చంద్రశేఖర్ తివారీ హాజరుకానున్నారు. కేంద్రమంత్రులు, తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు.. రాష్ట్ర పార్టీ నేతలు, జిల్లా అధ్యక్షులు పాల్గొంటారు. ఈ సందర్భంగా.. తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. మోదీ 3.0 ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జనంలో తీసుకువెళ్లడం, అంతర్జాతీయ యోగా డే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వాహణపై ఫోకస్ చేస్తారు. పార్టీ భవిష్యత్ కార్యచరణ ప్రణాళికపై దృష్టి సారించనున్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేస్తారు. పార్టీ వేదికల్లో నేతలు మాట్లాడాల్సిన తీరుపై నేషనల్ లీడర్స్ సూచనలు చేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంపైనా రూట్ మ్యాప్ ప్రకటించనున్నట్లు బీజేపీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఈ సమావేశానికి నేతలంతా ఖచ్చితంగా హాజరు కావాలని బీజేపీ తెలంగాణ నాయకత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. మరోవైపు.. హైదరాబాద్ ఆఫీసులో కీలక సమావేశం వేళ.. బీజేపీ తెలంగాణ నూతన అధ్యక్షుడి ఎంపిక వ్యవహారం మరోసారి తెరపైకి వస్తోంది. తెలంగాణ బీజేపీ న్యూ చీఫ్ ఎవరనే అంశం ఆసక్తిగా మారుతోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై కన్నేసిన నేతలు.. అధిష్టానం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఇవాళ జరిగే కమలం పార్టీ వర్క్‌షాప్‌లో చర్చల తర్వాత టీ.బీజేపీ చీఫ్ ఎవరనేదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని కొందరు నేతలు చెప్తున్నారు. అతి త్వరలోనే టీ.బీజేపీ నూతన అధ్యక్షుడ్ని ప్రకటించే చాన్స్ ఉందంటుందంటున్నారు. ఈ అంశంపై కేంద్రమంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు. బీజేపీ తెలంగాణ నూతన అధ్యక్షుడి నియామకంపై అధినాయకత్వం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. అయితే.. ఎవరో చెబితే హైకమాండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులను నియమించదని గుర్తు చేశారు. దీనికి సంబంధించి బీజేపీకి స్పష్టమైన విధానం ఉందని బండి సంజయ్ చెప్పారు. మొత్తంగా.. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు ఎంపిక వ్యవహారం చాలెంజ్‌గా మారింది. అధిష్టానం వైపు పలువురు కీలక నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ఇవాళ జరిగే టీ.బీజేపీ కీలక వర్క్‌షాప్‌లో క్లారిటీ వస్తుందా?.. లేదా?.. అన్నది చూడాలి..

# రాహుల్ ప్రియాంకలను చూసి నేర్చుకోవాల్సిందే !



అన్నా చెల్లెలు అంటే వారే ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ఇద్దరూ కూడా సోదర ప్రేమకు నిలువెత్తు నిదర్శనంగా కూడా ఉంటున్నారు. ఈ విషయంలో సోనియా గాంధీ చాలా లక్కీ అన్న వారూ ఉన్నారు. నిజానికి చూస్తే వారసత్వ రాజకీయాలకు పెట్టింది పేరు గాంధీ కుటుంబం. అ ఆ కుటుంబంలో చూసుకుంటే తొలి తరంలో పండిట్ నెహ్రూ నాయకత్వ పగ్గాలు స్వీకరించారు. ఆయన తరువాత శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారు. ఆ తర్వాత వరసలో రాజీవ్ గాంధీ ప్రధాని అయ్యారు. ఇక అదే తీసుకుంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి. కానీ ఒక జీవిత కాలం లేటు అన్నట్లుగా రాహుల్ కి ప్రధాని పదవి అందని పండు అవుతోంది. మరో వైపు చూస్తే రాహుల్ గాంధీకి ఒక చెల్లెలు ప్రియాంక ఉన్నారు. ఆమె కూడా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. పార్టీ మీద రాహుల్ కి ఎంత హక్కులు ఉన్నాయో తనకూ ఉన్నాయని ఆమె క్లెయిం చేయవచ్చు. కానీ ఆమె 2004 నుంచి పార్టీ ప్రచారానికే పరిమితం అయ్యారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత 2024లో వయనాడ్ లో లోక్ సభకు ఉప ఎన్నిక జరిగితే గెలిచారు. అది కూడా అన్న వదిలేసిన సీటుని. ఆ విధంగా చూస్తే ప్రియాంకను ఎంతగానో మెచ్చుకోవాలి. ఆమె అమ్మను అన్నను గెలిపించడం కోసమే గత రెండు దశాబ్దాలుగా తన రాజకీయాన్ని అంకితం చేశారు. నిజం చెప్పాలీ అంటే కీర్తి కాంత కనకం అని అంటారు ఎవరికి ఈ మూడింటి మీద వ్యామోహం ఉండదు, పైగా ప్రియాంక తన మామ్మ ఇందిరమ్మ పోలికలతో ఉంటారు, మంచి వాక్చాతుర్యం ఆమె సొంతం. ఆమె అన్ని అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉంటారు. ఎంత కష్టమైనా ఓర్చి ప్రజలకు సేవ చేయాలన్న తపన కూడా ఉంది. మరి ఇన్ని మంచి లక్షణాలు ఉన్నా ఆమె ఏనాడు అధికారాన్ని కోరుకోలేదు. అంతదాకా ఎందుకు 2004 నుంచి 2014 దాకా యూపీఅ వన్ టూ ప్రభుత్వాలు ఉన్నాయి. ఆ ప్రభుత్వాలలో రాహుల్ గాంధీ కనీసం మంత్రి కూడా కాలేదు, ఇక ప్రియాంక నాడే పేచీ పెడితే ఎంపీ అవడం కేంద్ర మంత్రి కావడం కష్టమేమీ కాదు. కానీ ఆమె అధికారానికి ఆవల నిలిచి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలో ప్రచారం చేయడం గాంధీ వంశీకులకు పదవులు కాదు ప్రజల శ్రేయస్సు ముఖ్యమని చాటి చెప్పడమే లక్ష్యంగా అన్నా చెల్లెలు పనిచేస్తున్నారు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించి దేశం నలుగు చెరగులూ తిరిగారు. పాదయాత్ర చేసి తన నాయకత్వ పటిమను చాటారు. ఇక ప్రియాంకా గాంధీ చూస్తే కనుక ఉత్తర ప్రదేశ్ లో మహిళా సాధికారికత కోసం పనిచేస్తూ వస్తున్నారు. రాహుల్ గాంధీ తన చెల్లెలుకి ఎంపీ పదవి ఇచ్చేందుకు ఎంతో ఆప్యాయత చూపిస్తేనే ఆమె అందుకున్నారు. అలాగే అన్న రాహుల్ మేలునే ఆమె సదా కోరుకుంటున్నారు. ఇలా ఇద్దరూ పార్లమెంట్ లో ఎంపీలుగా ఉన్నారు. రాహుల్ లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నా తనకు మరే పదవీ ఆమె అడగలేదు. ఇలా జాతీయ రాజకీయాల్లో ఈ అన్నా చెల్లెలు మధ్య ఉన్న అనుబంధం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఎక్కడ బంధం అయినా డబ్బు అధికారం వద్ద బీటలు వారుతుంది. కానీ రాహుల్ ప్రియాంక దానికి అతీతం అని నిరూపించారు అంటున్నారు ఒకరి మేలు మరొకరు కోరుకుంటూ ఆదర్శమైన బంధాన్ని కొనసాగిస్తున్నారు. తెలుగు నాట చూస్తే వైఎస్సార్ ముద్దుల తనయ షర్మిల అన్న జగన్ నే 2024లో ఓడించడానికి తన సర్వ శక్తులూ ఉపయోగించారు. ఆమె ఈ రోజుకీ కాంగ్రెస్ తరఫున ఉంటూనే జగన్ రాజకీయ వినాశనాన్ని కోరుకుంటున్నారు. తనకు ఆస్తులతో పాటు రాజకీయ వాటా కావాలని పట్టుబడుతున్నారని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. అయితే జగన్ వైపు నుంచి చూసినా చెల్లెలుని ఎంత వరకూ సమాదరించారు అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. ఇక తెలంగాణాలో చూసుకుంటే బీఆర్ఎస్ మహిళా నేత కవిత తన సొంత అన్న కేటీఆర్ మీదనే బాణాలు ఎక్కు పెడుతున్నారు. ఇది కేసీఅర్ కి ఇబ్బందికరంగా ఉంది. ఒక వైపు కూతురు మరో వైపు కొడుకు. ఎవరూ తగ్గకుండా లాగితే పెద్దలకు కష్టమే అని అంటున్నారు. ఇవన్నీ కూడా అధికారం రాజకీయ ఆధిపత్యం కోసం వస్తున్న విభేదాలు అని అంటున్న వారూ ఉన్నారు. ఏది ఏమైనా కళ్ళ ముందే కనిపిస్తున్న రాహుల్ ప్రియాంకలను చూసి అయ్యా తెలుగు నాట అన్నా చెల్లెళ్ళు విభేదాలు మాని సామరస్యంగా ముందుకు అడుగులు వేస్తే మంచిదన్న సూచనలు వస్తున్నాయి.

## ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

## వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అమ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**


**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**





ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లు నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాధీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హోలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్ చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట.ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

- 21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు
- ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు
- అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం
- ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన
- పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్ధవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

### 21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హోండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను



కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు.

హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..


2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హోండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశం కోరుతూ ప్రధాని మోడీకి లేఖ



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించాలంటూ ఇండియా బ్లాక్ ప్రధాని మోడీకి లేఖ రాసింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, శివసేన (యుబిటి), ఆర్‌జెడి సహా పలువురు ప్రతిపక్ష నేతలు పాల్గన్నారు. ప్రధానికి రాసిన లేఖలో పలువురు ఇండియా బ్లాక్ ఎంపిలు సంతకం చేశారు. కాంగ్రెస్ నేత జైరాంరమేష్, దీపేంద్ర హుడా, టిఎంసి నేత డెరెక్ ఒబ్రెయిన్, ఎస్‌పికి చెందిన రాంగోపాల్ యాదవ్, ఆర్‌జెడి మనోజ్ ఝా, శివసేన (యుబిటి) నేత సంజరు రౌత్ సమావేశానికి హాజరయ్యారు. డిఎంకె ఎంపి కూడా ఈ లేఖపై సంతకం చేశారు. అయితే కరుణానిధి జయంత్రి సందర్భంగా సమావేశంలో పాల్గలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. నేషనల్ కాన్ఫరెన్స్, సిపిఐ(ఎం), ఐయుఎంఎల్, సిపిఐ, ఆర్ ఎస్‌పి, విదుతలై చిరుతైగల్ కచ్చి (విసికె), సిపిఐ(ఎంఎల్) లిబరేషన్‌లు కూడా ఈలేఖపై సంతకాలు చేసినట్లు ప్రతిపక్ష నేతలు తెలిపారు. ఈ సమావేశానికి ఆప్ హాజరుకాలేదు. అయితే ప్రత్యేక సమావేశనప్పి డిమాండ్ చేస్తున్న పార్టీల్లో నేషనలిస్ట్ కాంగ్రెస్ (ఎన్‌సి) లేదు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ గురించి ఎమ్మెల్యేలు, ఎంపిలకు వివరించాలని ఇండియా బ్లాక్ కోరుతోంది.

## టారిఫ్‌ల ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించిన అమెరికా




బీజింగ్ : అమెరికా చర్యలు టారిఫ్‌ల తగ్గింపు ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయని చైనా మండిపడింది. ఎఐ చిప్ ఎగుమతుల నియంత్రణపై మార్గదర్శకాలను జారీ చేయడం, చైనాకు చిప్ డిజైన్ సాఫ్ట్‌వేర్‌ను నిలిపివేయడం మరియు చైనా విద్యార్థి వీసాలను రద్దు చేయాలన్న నిర్ణయించడం వంటి చైనా ప్రయోజనాలకు హాని కలిగించే చర్యలని మండిపడింది. ఈ చర్యలు ఏకాభిప్రాయాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇరుదేశాల మధ్య నిలిచిపోయిన వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించేందుకు ఇటీవల భారీ సుంకాలను తగ్గించడానికి అంగీకరించిన చైనా-అమెరికా ఉమ్మడి ప్రకటనను వాణిజ్య శాఖ ప్రస్తావించింది. "అమెరికా ఏకపక్షంగా కొత్త ఆర్థిక మరియు వాణిజ్య ఘర్షణలను రెచ్చగొట్టింది. ద్వైపాక్షిక ఆర్థిక మరియు వాణిజ్య సంబంధాలలో అనిశ్చితి మరియు అస్థిరతను మరింత తీవ్రతరం చేసింది" అని వాణిజ్యశాఖ ప్రకటనలో పేర్కొంది. చైనా తన నిబద్ధతకు కట్టుబడి ఉందని తెలిపింది. తన చట్టబద్ధమైన హక్కులు మరియు ప్రయోజనాలను కాపాడుకోవడానికి దృఢమైన నిశ్చయంతో బలమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ చర్యలకు తగిన ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. గతవారం ట్రంప్ అమెరికాలో చదువుతున్న చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. చైనా నుండి 2,75,000మందికి పైగా విద్యార్థులు అమెరికా క్యాంపస్‌ల్లో చదువుతున్నారు. జెనీవాలో ఉన్నత అధికారుల మధ్య జరిగిన చర్చల తర్వాత బీజింగ్, వాషింగ్టన్ గత నెలలో 90 రోజుల పాటు ఒకరిపై ఒకరు విధించుకున్న అధిక సుంకాలను తగ్గించుకునేందుకు అంగీకరించాయి. చైనా ఒప్పందాన్ని నెమ్మదిస్తోంది అని అమెరికా వాణిజ్య కార్యదర్శి హౌవార్డ్ లుట్నిక్ పేర్కొనడంపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది.

## జల రవాణలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం



అమరావతి : రాష్ట్రంలో జలరవాణాలో అధిక పెట్టుబడులు ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి అన్నారు. జలరవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎపి ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పున్నమి ఘాట్‌లో బోట్ మారథాన్ కార్యక్రమాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా కంటే దాదాపు 50 శాతం తక్కువ ఖర్చుతో సరుకు రవాణా అవుతుందని చెప్పారు. దేశంలో రెండవ అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన రాష్ట్రంలో 1,555 కిలో మీటర్ల పరిధిలో నామిగేషన్‌కు అనుకూల జల మార్గాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో 900 కిలో మీటర్ల వరకూ జాతీయ జల మార్గాలు ఉండటం విశేషమన్నారు. ఈ జల మార్గాలతో పోర్ట్ కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. మరోవైపు పర్యాటకానికి ఊతమిస్తుందన్నారు. పిపిపి మోడల్‌లో ఆయా ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్‌లాండ్ క్ర్యూయిజ్ టూరిజంను ప్రోత్సహించడం ప్రభుత్వ వ్యూహమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జడ్.శివప్రసాద్, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇన్‌లాండ్ వాటర్ వేస్ సిఇ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ : బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## 'తను వేదికపై తెలిపింది నిరసన కాదు నిజాన్ని'



'బాంబుల పొగ, దు:ఖపు సెగ' ఏడాదిన్నరగా పాలస్తీనా కథ ఇది. ఈ కథకు కారాణాలను ప్రశ్నించిందా విద్యార్థిని. ఈ విధ్యంసానికి మన మద్దతు ఎందుకు అని గర్జించింది. ఆ వికృత గీతానికి మనం ఎందుకు స్వరాలు కూర్చటమని నిలదీసింది. పాలస్తీనా మాటెత్తితే చాలు, ఏకంగా యూనివర్సిటీలపైనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న వేళ.. భారత సంతతి విద్యార్థిని మేఘ వేమూరి అదే అమెరికా నడిబోడ్డున నిజాలను నిగ్గదీసింది. కేంబ్రిడ్జ్‌లోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) గ్రాడ్యుయేషన్ సెర్మన్ వేదిక నుంచి ఏకంగా పాలస్తీనాకు మాటలతోనే కాదు, రూపంతో కూడా సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ ఆమె మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి గట్టిగానే తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతిధ్వనిస్తోంది. అందుకే ఆగమేఘాల మీద ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. 'విస్తరించిన మౌనాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్న కాలంలో, ఆకృత్యాలు రక్తమోడు తూనే ఉన్నాయి. గుండెలన్నీ చుట్టూ ఉన్నా కొట్టుకోవటం మరచిపోయాయా! అమానవీయతను చుట్టుకు న్నాయా?' అని ఆవేదన చెందుతాడోకవి.


నిజమే, మన కండ్లముందు జరగకూడనివి, దుర్మార్గమైనవి జరుగుతున్నప్పుడు మౌనంగా ఎలా ఉండగలం! మౌనంగా ఉండి మనుషులం ఎలా కాగలం! ఈ మౌన సంస్కృతిని ఛేదించకపోతే మారాలని కోరుకుంటున్న సమాజం ఎలా మారుతుంది. మనుషులు ఇంత శక్తి హీనంగా చైతన్య రహితంగా ఎందుకు మారారు? ఇదే రేపు మనకూ ఎదురైతే! మనదాకా వచ్చినప్పుడు ఎవరుంటారు, ఎవరింటారు! మనల్ని మనం వెన్నుపై చరచుకుని మెలుకువ తెచ్చుకోవాల్సిన సమయం ఇది. ఇప్పుడు ఆ వెన్ను చరిచే పనే మేఘా చేసింది.

"పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడికి అమెరికా మాత్రమే కాదు, మన యూనివర్సిటీ కూడా సాయం చేస్తోంది. వాటిని ప్రోత్సహిస్తోంది" అంటూ ఆమె కమెన్స్‌మెంట్ సెర్మనీ వేదికగా కుండబద్దలు కొట్టింది. ఏ మాత్రం బెరుకు లేకుండా "ఎంఐటీ విద్యార్థులు స్వేచ్ఛాయుత పాలస్తీనాను కోరుకుంటున్నారు. ఒక జాతి విధ్వంసాన్ని విద్యార్థులు సహించలేరు. మా జీవితాలను శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లు, విద్యావేత్తలు, నాయకులుగా తీర్చిదిద్దుకుంటాం. అలాగే ఆయుధ నిషేధానికి పిలుపునిచ్చేందుకు కూడా మేం అంతే కట్టుబడి ఉన్నాం. ఎంఐటీ విద్యార్థులుగా ఇజ్రాయిల్‌తో సంబంధాలను తెంచుకోవాలని వర్సిటీని డిమాండ్ చేస్తూనే ఉంటాం" అంటూ మేఘంలా గర్జించింది. అమెరికా ఇజ్రాయిల్ విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని మేఘా ప్రపంచం ముందు ఎండగట్టింది. క్రమక్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాల యాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో ఎలుగెత్తి ప్రపంచానికి చాటడం చిన్న విషయం కాదు. విశ్వగురువు సైతం జీ హుజూర్ అంటూ సాకిలపడిన కొండను ఢకొట్టింది మేఘా వేమూరి. తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టి మరీ ఆమె ఈ సాహసానికి పూనుకుంది. ప్రస్తుతం అమెరికా వ్యాప్తంగా విద్యాసంస్థలపై అనిశ్చితి చీకట్లు కమ్ముకున్నాయన్నది బహిరంగ రహస్యమే. తర్వాత ఏం జరగనుందనే అందరి మనస్సులోని ప్రశ్నలకు ఆమె ప్రతి రూపమై ధ్వనిస్తోంది. విద్యాలయాల్లో భిన్న దృక్పధాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా అభిప్రాయం. అదే నేడు ఆచరణలో చూపింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం, వణికిపోవడం వారి భయాందోళనలనే సూచిస్తోంది. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గన్న నూట పది మంది విద్యార్థులను అరెస్టు చేసిన విషయం ఆమెకు తెలియనిదేమీ కాదు. అయినా వెరువని ధీర ఆమె. యేటికి ఎదురీదేవాళ్లు కొందరుంటారు మేఘాలా. వాళ్లు తామెంతగా నష్టపోయినా, ఎన్ని ఇక్కట్లకు గురయినా, ఎన్ని సవాళ్లు ఎదురయినా విలువల అడుగులపైనే నిలబడి ఉంటారు. వారు అరుదుగా కనిపించవచ్చు. కానీ, అలాంటి వాళ్లే నేడు సమాజానికి అవసరం. 'తను వేదికపై తెలిపింది నిరసన కాదు నిజాన్ని' అని మరింత గట్టిగా చెబుతుంది. జెనోసైడ్‌లో పాలుపంచుకున్న సంస్థ వేదికపై నేను నడవడానికి కూడా ఇష్టపడటం లేదని సూటిగా స్పష్టంగా తేల్చి చెప్పింది. ప్రశ్నించడం రాని చదువుకు పదునుండదు. సత్యం ధ్వనించని శబ్దంలో శక్తి నిండదు. కాబట్టే స్వేచ్ఛా స్వరాలు తమ దారిని తాము వెతుక్కుంటాయి. ముళ్లూ రాల్లూ ఎన్నున్నా ముందుకుపోయే అడుగులుంటాయి. అలాంటి అడుగే మేఘా వేమూరి వేసింది.

## సైకిల్‌తో ఆరోగ్యానికి లింకు!



బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ మనకుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలురకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ఏటా 03 జూన్ రోజున ప్రపంచ సైకిల్ దినోత్సవం లేదా వరల్డ్ బైసికిల్ డే పాటించడం ఆనవాయితీగా మారింది. శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. 1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అనే వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా లవ్వుఫ్‌మెషిన్ లేదా స్విఫ్ట్‌వాకర్ అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900 ల్లో మధ్య తరగతి/ అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కి.మీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది. 1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది. 1950 ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీ పరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది. డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్



కొట్టుకుపోతున్నది. సైకిల్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్‌పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

## అసోం పౌరులకు తుపాకులిస్తారా?



సరిహద్దుల్లో అక్రమ చొరబాటుదారుల బారినుంచి తమను తాము రక్షించుకోవడానికి స్థానిక పౌరులకు ఆయుధాలు అందించడానికి అసోం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరం, వివాదాస్పదంగా తయారైంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని అసోం రాష్ట్ర ప్రభుత్వం మారుమూల, దుర్బల ప్రాంతాల్లోని స్థానిక పౌరులు స్వయం సమాజాలకు ఆయుధాల వినియోగానికి లైసెన్సులు జారీ చేయడానికి నిర్ణయించింది. బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో నివసించే స్వదేశీ సమాజాలు దుర్బలంగా ఉన్నాయని అందువల్ల వారికి ఆయుధాల వినియోగానికి లైసెన్సులు మంజూరు చేస్తే వారికి వ్యక్తిగత భద్రత సమకూరడమే కాక, వారిలో మనోధైర్యం పెరుగుతుందని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. అసోంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు సమీపాన గల ప్రజలకు మాత్రం ఈ విధంగా ఆయుధాల లైసెన్సులు జారీ చేయడం జరగదని స్పష్టం చేస్తున్నారు. నిర్దిష్టమైన పౌరసమాజాలకు సాయుధ లైసెన్సులు అందిస్తే విపరీతంగా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్న వాస్తవాన్ని అసోం ప్రభుత్వం తెలుసుకోవడం లేదు. చట్టపరమైన అధికారానికి, ఆయుధాల వినియోగంపై గుత్తాధిపత్యానికి మధ్య ఉన్న రేఖ చెరిగిపోతుంది. స్థానికులు ఎవరో, స్థానికేతరులెవరో ఎంపిక చేయడం చాలా కష్టం. స్థానికేతరులను మినహాయించి, స్థానికులకే ఆయుధాల లైసెన్సులు అందిస్తే ఒకరిపై ఒకరికి నిఘా, పౌరసమాజాల మధ్య శత్రుత్వం పెరిగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించే వలసదారుల ఏరివేత ప్రభుత్వ చర్యలను మరింత సంక్లిష్టం చేస్తుంది. ప్రైవేట్ వ్యక్తులు గందరగోళంలో పడతారు. ఉల్ఫా వంటి తిరుగుబాటు గ్రూపుల ఆందోళనలు, హింసాత్మక సంఘటనలతో నిత్యం సతమతమయ్యే అసోం రాష్ట్రంలో పౌరుల చేతుల్లోకి ఆయుధాలను విశేషంగా అందిస్తే మరింత హింస పెరుగుతుందే తప్ప తగ్గదు. ఆత్మరక్షణకోసం అని చెప్పుకుంటున్నా వ్యక్తిగత భద్రత పేరుతో ఆయుధాల వినియోగం విపరీతంగా పెరిగిపోతుంది.ద

అక్రమ ఆయుధ ప్రైవేట్ మార్కెట్‌కు ద్వారాలు తెరుస్తాయి. ఇది ఒక విధంగా పౌరులను రక్షించవలసిన ప్రధాన బాధ్యత నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకున్నట్టు అవుతుంది. దుర్బల ప్రాంతాల్లో ప్రభుత్వం తన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, భద్రతా ఉనికిని పెంచుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యామ్నాయం. ఆధునిక రాష్ట్రాల్లో హింసాత్మక సాధనాలపై, ఆయుధాలపై గుత్తాధిపత్యం ప్రభుత్వానికి, అది అమలు చేసే సంస్థల వద్దనే ఉంటుందని అందరికీ తెలుసు. భారతదేశంలో ఆయుధాల లైసెన్సులు నిబంధనల ప్రకారం అత్యంత అవసరం కలిగిన వారికి మాత్రమే జారీ అవుతాయి. ఆయుధ చట్టం 1959, ఆయుధ నిబంధనలు 2016 ప్రకారం వ్యక్తుల స్వీయ రక్షణకు ఆయుధాలను అందించడానికి కఠినతరమైన లైసెన్సింగ్ ప్రక్రియ అమలులో ఉంది. ఈ మేరకు వ్యక్తులను గుర్తించడం ఎంతో రిస్కుతో కూడుకున్నది. చట్టం ప్రకారం తుపాకీలకు లైసెన్సులు ఇవ్వడం, పర్యవేక్షించడం, తిరిగి వాటిని పొందడం ప్రభుత్వానికి కష్టతరం చేస్తాయి. చివరకు తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి ఆయుధాలు వెళ్లే ప్రమాదం ఎదురవుతుంది. అసోంలో స్థానిక ప్రజలు అనేక మంది కనీస వసతులు కరువై బతుకుతున్నారు. వీరికి ఆయుధాలను కొనుగోలు చేసే స్తోమత లేదు. సంపన్నులు మాత్రమే వీటిని కొనుగోలు చేయగలరు. అలాగే ఆయుధాల వినియోగంలో శిక్షణ పొందడం, అందులో నైపుణ్యం సాధిస్తేనే స్వీయ రక్షణకు ఆయుధాలను వినియోగించ గలుగుతారు. అసోం రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు తుపాకీలు అందిస్తే ఏవైనా ఉద్రిక్తతలు పెరిగినప్పుడు ప్రభుత్వంతో పనిలేకుండా తూటాలతోనే జనం జవాబివ్వడం జరుగుతుంది. గతంలో కూడా 1985 నుంచీ అసోంలో ఆయా ప్రాంతాల వారు తుపాకీ లైసెన్సుల కోసం డిమాండ్ చేస్తున్నా గత ప్రభుత్వాలు సాహసించలేదు. ఇది రాజ్యాంగ విరుద్ధమే కాక హింస పెరుగుతుందనే భయంతో ఈ విషయాన్ని పట్టించుకోలేదు. అందువల్లనే చాలా మంది స్థానిక తెగల వారు స్థానికేతరుల ఒత్తిడి వల్ల ఒత్తిళ్లకు లొంగి భూములు అమ్ముకోవలసి వచ్చిందని అసోం ముఖ్యమంత్రి హిమంత శర్మ ఆరోపించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. దేశంలో పౌరులకు ఆయుధాల లైసెన్సులు జారీ చేయడం అన్నది మొట్టమొదటిసారి కాదు. జమ్మూకశ్మీర్‌లో విలేజి డిఫెన్స్‌గార్డు (గ్రామ రక్షకులు)గా పౌరులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. అయితే తుపాకీ లైసెన్సులు మంజూరు లోను, వినియోగం లోనూ అవకతవకలు ఎన్నో జరగడంతో ఈ పథకం పక్కదారి పట్టింది. పంజాబ్ ప్రభుత్వం కూడా స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా ఒకనాడు పౌరులకు శిక్షణ ఇచ్చింది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్స్ హింసను నివారించడానికి 2006లో గిరిజనులను సల్వాజుడుం పేరుతో నిఘా గ్రూపుగా ఏర్పాటు చేసింది. అయితే భారీ ఎత్తున అక్రమ ఆయుధాలను పట్టివేయడం, మానవ హక్కుల ఉల్లంఘన తదితర సంఘనలు చోటు చేసుకోవడంతో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంది. ఇటువంటి అమానవీయ వాతావరణం కల్పించడం యువత పెడదారి పట్టే ప్రమాదం ఉంటుందని హెచ్చరించింది. పుస్తకాలకు బదులు యువతకు తుపాకీలు అందించడం, గార్డులుగా వారిని అడవుల్లో నిలబెట్టి దోపిడీకి అవకాశం ఇచ్చినట్టు అవుతుందని సుప్రీం కోర్టు హెచ్చరించింది. చివరకు దేశ విధ్వంసానికి బాట పరిచినట్టు అవుతుందని వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు అసోం ప్రభుత్వానికి కూడా వర్తిస్తుంది. అమెరికా తుపాకీ సంస్కృతిని అసోంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తే ఎన్నో హింసాత్మక సంఘటనలను రాష్ట్రం ఎదుర్కోవలసి వస్తుంది.